


శుక్రవారం 2 జనవరి 2026 | పేజీలు : 10




2లో

## నూతన సర్పంచులకు అభిమానులకు శుభాకాంక్షలు ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్





# రహదారి భద్రతకు ప్రజల భాగస్వామ్యం అవసరం

### జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



సంగారెడ్డి, జనవరి 01, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :- రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవం సందరరేగా గురువారం కలెక్టర్ ఛాంబర్‌లో జాతీయ రహదారి భద్రత మాసోత్సవానికి సంబంధించిన పోస్టర్లు, బ్యానర్లు, పాంప్లెట్స్‌ను కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ,రహదారి ప్రమాదాలను తగ్గించి, ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం లో పలు కార్యక్రమాలునిర్వహిస్తున్నట్లు తెలిపారు. రహదారి భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు.రహదారి భద్రతకు సంబంధించిన సందేశాలను ప్రజలలోకి విస్త ృతంగా తీసుకెళ్లాలని రవాణా శాఖ అధికారులకు సూచించారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు, అధికారులు, ఉద్యోగులతో రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి అరుణ, జడ్పీ సీఈఓ జానకి రెడ్డి, సంక్షేమ శాఖల అధికారులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, జిల్లా రవాణా శాఖ కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. రవాణా శాఖ జిల్లా కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ వెంకటరమణ, డి టి ఓ అరుణ, కార్యాలయ ఉద్యోగులు సిబ్బంది తో కలిసి రహదారి భద్రతా ప్రతిజ్ఞను చేసారు.

2లో



2లో

## జహీరాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన గడ్డం జనార్ధన్







# జహీరాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన గడ్డం జనార్ధన్





**జహీరాబాద్, జనవరి 01( ప్రజా జ్యోతి న్యూస్ )** పద్మశాలి సంఘం ఎన్నికల అధికారులు ఏర్పాటుచేసిన ప్రమాణ స్వీకార మహోత్సవంలో ముఖ్యఅతిథిగా నామల అశోక్ (ప్రత్యేక జ్యూడిషియల్ మెజిస్ట్రేట్) ఆధ్వర్యంలో పద్మశాలి సంఘం కుల బాంధవుల సమక్షంలో నామాల అశోక్ జహీరాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా గడ్డం జనార్ధన్ కి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందరరేగా నామాల అశోక్ ప్రసంగిస్తూ కార్యవర్గ సభ్యులందరూ కూడా పద్మశాలి కుల బాంధవుల సంక్షేమం కోసం నిరంతరం క ృషి చేయాలని అదే విధంగా పద్మశాలీయులు ఆర్థికంగా బలంగా ఉన్నపుడే నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చని ప్రత్యేక జ్యుడిషయల్ మేజిస్ట్రేట్ నామాల అశోక్ వ్యాఖ్యానించారు. తాను జహీరాబాద్ పద్మశాలి సంగం అభివ ృద్ధికి తాను ఎంతగానో క ృషి చేశానని అదే విధంగా వచ్చే నెలలో 25 మంది నిరుపేద పద్మశాలి కుల బాంధవులకి ఉచితంగా కుట్టుమిషన్లు అందజేస్తానని తెలియజేశారు. జహీరాబాద్ పద్మశాలి నూతన అధ్యక్షులుగా రెండవ పర్యాయం ప్రమాణ స్వీకారం చేసిన గడ్డం జనార్ధన్ మాట్లాడుతూ తనను భారీ మెజారిటీతో గెలిపించిన పద్మశాలీయులకు క ృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్ లో సంఘం ద్వారా చేపట్టనున్న కార్యక్రమాలను వివరించారు. నిరుపేద పద్మశాలి కుటుంబాలకు ఉచితంగా వివాహాలు జరిపించడం, అశుభ కార్యక్రమా లకు సంఘం ద్వారానే అంత్యక్రియలు జరిపించడం, గత ప్రభుత్వం పద్మశాలి భవన నిర్మాణం కోసం హెూతి (కె ) గ్రామ శివారులో కేటాయించిన అసంపూర్తిగా ఉన్న పద్మశాలి భవన్ ను సత్వరమే పూర్తి చేయడం, ప్రస్తుత మార్కండేశ్వర ఆలయ ప్రాంగణంలో సీసీ బెడ్ నిర్మాణం చేపడతామని అధ్యక్షులుగా ప్రమాణం చేసిన వెంటనే గడ్డం జనార్దన్ ప్రకటించారు. అనంతరం ప్రధాన కార్యదర్శిగా పద్మ రమేష్ కోశాధికారిగా రంగ అరుణ్ ఉపాధ్యక్షుడిగా కనుకుంట్ల నర్సింలు దండి విటల్, గాదె వెంకటేశం, కోడిపాక నాగరాజు, అప్పం శ్రవణ్, బి క ృష?, కొండ శివరాజ్, శివరాం రమేష్. ప్రణాళిక సంఘ సభ్యులుగా డాక్టర్ సోమచంద్రశేఖర్, సలహాదారుడిగా దోమల పండరి, సహాయ కార్యదర్శిగా సంగం విజయ్ కుమార్, పండాల ప్రభు, పేగుడ శ్రీనివాస్, కొప్పెర లక్ష్మణ్, గడ్డం పాండు, మల్లేశం, జట్ల శివకుమార్, పండాల జగదీశ్వర్, దార మధు, అప్పం శ్రీకాంత్. వార్డ్ ఇన్చార్జులుగా గాజుల రామలింగం, గూడ జగన్, అప్పం రమేష్, గొంటెల విజయ్ కుమార్, గుండ్ల మల్లయ్య, స%శీ%గం నగేష్, బోడ సత్యనారాయణ, బీమాం పల్లి సుభాష్ కార్యవర్గ సభ్యులుగా కొంష్టర్ పల్లి లక్ష్మణ్, యన్నం రఘు, పండాల క ృష?, బెజ్జల వేణు, గాజుల వెంకటేశం, చిప్పే సత్యనారాయణ, స%శీ%గం శ్రీనివాస్, అప్పం శ్రీనివాస్, బి నిజానంద్, సోమ దత్తాత్రి, స%శీ%గం చంద్రశేఖర్ తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు ఈ కార్యక్రమంలో పద్మశాలి మహిళా సంఘం నాయకురాలు మంజుల, ఉమా, పద్మశాలి కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచులకు అభిమానులకు శుభాకాంక్షలు ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్

నారాయణఖేడ్ జనవరి 1 (ప్రజా జ్యోతి) జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల ప్రజలకు కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ నూతనంగా గెలిచిన సర్పంచులకు నూతన సంవత్సర, సంక్రాంతి శు భాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం కాలములో ప్రజలు, రైతులు, యువకులు, విద్యావంతులు, మహిళలు అందరు సుఖ సంతోషాలతో వచ్చే 2027 సంవత్సర వరకు మంచిగా ఉండాలని భగవంతుని వేడుకుంటున్నట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీల కచ్చితంగా గత ఎన్నికల్లో పార్లమెంటు సభ్యునిగా తనకు ఓటేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు తన సందేశంలో పేర్కొన్నారు. జహీరాబాద్, ఆందోల్, నారాయణఖేడ్, బాన్సువాడ, కామారెడ్డి, ఎల్లారెడ్డి, జూకల్ నియోజకవర్గం లోని ప్రజలందరికీ కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు మరోసారి నమస్కారాలు తెలుపుతూ కొత్త సంవత్సరంలో చల్లగా ఉండాలని భగవంతుని వేడుకుంటున్నట్లు తెలిపారు.

## వైభవంగా రాంపురం క్షేత్రం లో నాటీకలింగేశ్వరునికి అభిషేకం

# ఆధ్యాత్మిక బాటలో ప్రతి ఒక్కరం నడవాలి







### శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతీ స్వామి తోగుటకు తరలి వెళ్లిన భక్తబృందం

కొల్చారం (ప్రజాజ్యోతి ) జనవరి 01: పరమాత్ముని తరించాలంటే ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక భావన కలిగి ఉన్నప్పుడే భగవంతుని చేరుకోగలుగుతామని రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి స్పష్టం చేశారు.గురువారం మండల కేంద్రమైన కొల్చారం నుండి శ్రీ మాధవానంద సరస్వతీ స్వామివారి ఆదేశాను సారము పుష్య శుద్ధ త్రయోదశి సందర్భంగా శ్రీ క ృషా?నంద తపోక్షేత్రము రాంపురము లో శ్రీ నాటీకలింగేశ్వరునికి ధారాపాత్ర ద్వారా 1100 లీటర్ల పాలతో జరిగిన అభిషేకానికి అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.అభిషేక కార్యక్రమం లో పాల్గొని సేవచేసి స్వామివారి అనుగ్రహానికి పాత్రులయ్యారు. శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో వేద పండితుల మంత్రోత్సాహరణల మధ్య పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా స్వామివారు ప్రసంగిస్తూ లోకకళ్యాణార్ధమే కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మని పరమాత్ముని సేవలో నిరంతరం ఉండాలని వివరించారు. ప్రతి ఒక్కరిని ఆధ్యాత్మిక బాటలో నడిపించాలన్నదే ఆకాంక్ష అన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ మహత్కార్యం లో భక్తులు, ప్రజలు సామూహికంగా. పాల్గొని అభిషేకం, ఆలయ ప్రాంగణమంతా శివ నామ స్మరణతో మారు మ్రోగింది. ఈ కార్యక్రమంలో జూలకంటి సంఘమేశ్వర్, ఆంజనేయులు, నాగేందర్,ఆలయ అభివ ృద్ధి కమిటీ, భజన మండలి సభ్యులు సంఘమేశ్వర్, పాండు రంగా చారి, వీరేశం, వెంకటరమణ రాజిరెడ్డి, ఆంజనేయులు, మురళీధర్ పంతులు, ఆంజనేయులు,, బొజ్జ వీరేశం,కోటయ్య , సిద్దిరాములు, అనిల్, శేకులు,నర్సిములు తదితరులు ఉన్నారు.